www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 07 | జూన్ | 2026 | పేజీలు: 08





# ప్రజల దరికే పాలన

### సమస్యల పరిష్కారమే 'ప్రజా దర్బార్': మంత్రి సీతక్క



**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించడమే 'ప్రజా దర్బార్' ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా ..మిగతా 2లో



## పోచంపల్లి వస్త్రాలకు

# ప్రపంచ ఖ్యాతి

### చేనేత కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

*పోచంపల్లి చేనేత కళకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని భారీ నీటి పారుదల, సివిల్ సప్లై మంతి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైటెక్స్ లో ఏర్పాటు చేసిన థ్రెడ్ పోచంపల్లి చేనేత ఎగ్జిబిషన్ కు మంత్రి విచ్చేసి ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్స్ ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోచంపల్లి చేనేత కళా వైభవాన్ని ప్రపంచానికి మరింత చేరువ చేసే లక్ష్యంతో హైదరాబాద్లోని హైటెక్స్లో జూన్ 7 వరకు నిర్వహిస్తున్నా రని మంత్రి అన్నారు.చేనేత కార్మికుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు వారికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదాపూర్ హైటెక్స్ లో "పోచంపల్లి థ్రెడ్ " ఎగ్జిబిషన్ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.*





**యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో:** పోచంపల్లి చేనేత కళకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని భారీ నీటి పారుదల, సివిల్ సప్లై మంతి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైటెక్స్ లో ఏర్పాటు చేసిన థ్రెడ్ పోచంపల్లి చేనేత ఎగ్జిబిషన్ కు మంత్రి విచ్చేసి ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్స్ ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోచంపల్లి చేనేత కళా వైభవాన్ని ప్రపంచానికి మరింత చేరువ చేసే లక్ష్యంతో హైదరాబాద్లోని హైటెక్స్లో జూన్ 7 వరకు నిర్వహిస్తున్నా రని మంత్రి అన్నారు.చేనేత కార్మికుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు వారికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదాపూర్ హైటెక్స్ లో "పోచంపల్లి థ్రెడ్ " ఎగ్జిబిషన్ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాల్ లోని స్టాల్స్ అన్నింటిని ఆయన సందర్శించి , వర్తకులతో ..మిగతా 2లో

# మీడియా... ప్రజా గొంతుక

### సమావేశాలకు ఆహ్వానించాలి

### మీడియా కవరేజీకి ఎస్ఓపీ రూపొందించాలిలి

### మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాలు

### ప్రతి సమావేశానికి మీడియాను ఆహ్వానించి సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని సూచన



**నిర్మల్, అక్షిత బ్యూరో :** ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పురపాలక సంఘంలో తీసుకునే కీలక నిర్ణయాలు ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. భైంసా మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మీడియా ప్రతినిధులకు కవరేజీకి అనుమతి నిరాకరించిన ఘటనపై స్పందించిన ఆయన, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ సమావేశాలు, ప్రజాప్రయోజన కార్యక్రమాల కవరేజీ విషయంలో స్పష్టత ఉండేలా ఎస్ఓపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) రూపొందించాలని మున్సిపల్ ..మిగతా 2లో





# చదువు పట్ల ఆసక్తి పెంచే లక్ష్యం

### సంగారెడ్డిలో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్సార్ గార్డెన్‌లో ..మిగతా 2లో





### వడ్ల కొనుగోలు ఆలస్యం

# రైతు కనకయ్య ప్రాణం తీసింది

### హరీష్ రావు ఆరోపణ

### 45 రోజులుగా పంట కొనకపోవడంతో తీవ్ర ఆవేదనలో రైతు మృతి

### కనకయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని, కోతలు లేకుండా వడ్లు కొనాలని డిమాండ్

**సిద్దిపేట, అక్షిత బ్యూరో:** సిద్దిపేట నియోజకవర్గంలోని నారాయణరావుపేట మండల కేంద్రానికి చెందిన రైతు పల్లెవేని కనకయ్య గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కనకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం ..మిగతా 2లో

## పోచంపల్లి వస్త్రాలకు ప్రపంచ ఖ్యాతి



**మొదటి పేజీ తరువాయి...**

ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " పోచంపల్లి వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి ఉందన్నారు. తాను ఎంపీగా ఉన్న కాలంలో పోచంపల్లి శాలువలను ఢిల్లీలో సహచర ఎంపీలు , కేంద్ర మంత్రులకు కప్పి భూదాన్ పోచంపల్లి వస్త్రాల గొప్పతనాన్ని వివరించే వాడినని ఆయన తెలిపారు.చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశానని ఈ సందర్భంగా వివరించారు.

చేనేత వస్త్రాలను ధరించి , మన సాంస్కృతి , సంప్రదాయాన్నీ కాపాడుకోవాలని ఆయన తెలిపారు. హైటెక్స్ లో జరిగే వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని సందర్శించి, నాణ్యత కలిగిన వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథం, జిల్లా చేనేత అధికారి శ్రీనివాస్, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

## చదువు పట్ల అసక్తి పెంచే లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి...**

ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు,బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు. గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా... ప్రజా గొంతుక

**మొదటి పేజీ తరువాయి...**

అధికారులకు సూచించారు. మీడియా ప్రతినిధుల ప్రవేశం, కవరేజీ, సమాచార పంపిణీ తదితర అంశాలపై ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి మున్సిపల్ సమావేశానికి మీడియా ప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించడంతో పాటు, సమావేశాలకు హాజరయ్యేలా ఆహ్వానించాలని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కౌన్సిల్ సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలు, అభివృద్ధి పనులు, ప్రజలకు ఉపయోగపడే అంశాలు మీడియా ద్వారా ప్రజల వద్దకు చేరుతాయని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్లు మీడియాతో సమన్వయం పాటిస్తూ పారదర్శక పాలనకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో మీడియా కవరేజీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవస్థీకృత విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంటనే స్పందించి మీడియా హక్కులను పరిరక్షించేలా ఆదేశాలు జారీ చేయడంపై స్థానిక విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. మీడియా పట్ల సానుకూల దృక్పథం ప్రదర్శించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు భైంసా మీడియా ప్రతినిధులు సయ్యద్ జావిద్ సాహిల్, ప్రమోద్ రెడ్డి, దేవదాస్, కృష్ణ, రాజేశ్వర్, మార్కండేయ, షకీల్ అహ్మద్, లింగ రావు, కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల దరికే పాలన





**మొదటి పేజీ తరువాయి...**

శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం భూపాలపల్లి మండలం గుర్రంపేట రెవెన్యూ పరిధిలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఐటిడిఏ పి.ఓ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ములుగు నియోజకవర్గంలో ఇప్పటివరకు 70 గ్రామాల్లో ప్రజా దర్బార్‌లు నిర్వహించామని, ప్రజల సమస్యలను 4 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గత రెండేళ్లలో మహిళా సంఘాలకు రూ.61 వేల కోట్ల రుణాలు అందించామని తెలిపారు. త్వరలోనే మహిళా సంఘాలకు 554 బస్సులు అందజేయడంతో పాటు, రూ.600 కోట్ల వడ్డీ బకాయిలు విడుదల చేస్తామన్నారు. మహిళా సంఘాల సభ్యులు, రేషన్ కార్డులున్న కుటుంబాలకు రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. 99 రోజుల ప్రణాళిక ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో జరిగే గ్రామసభల్లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, జూన్ 12తో ఈ ప్రణాళిక ముగియనుండటంతో సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. అక్టోబర్‌లో తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు ఆలస్యం రైతు కనకయ్య ప్రాణం తీసింది

**మొదటి పేజీ తరువాయి...**

అందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు వడ్ల కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకల కారణంగానే కనకయ్య మృతి చెందారని ఆరోపించారు. కనకయ్య పండించిన వడ్లను దాదాపు 45 రోజుల పాటు కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడంతో పాటు, వర్షాల కారణంగా వడ్లు తడిసిపోయాయని తెలిపారు. తడిసిన వడ్లను మిల్లుకు తీసుకెళ్లినప్పుడు నాలుగు ట్రాక్టర్ల వడ్లకు గాను 40 సంచులు కోత పెట్టారని కనకయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా అనేక ప్రాంతాల్లో వడ్ల కొనుగోళ్లు పెండింగ్‌లో ఉన్నాయని, రైతులు మిల్లులు, గోదాముల వద్ద రోజుల తరబడి వేచి



చూడాల్సిన పరిస్థితి నెలకొందని హరీష్ రావు విమర్శించారు. దుబ్బాక మండలం చేర్వాపూర్, ఎన్సాన్‌పల్లి, అల్లాదుర్గం మండలం వెంకటాపూర్ తదితర ప్రాంతాల్లో వడ్లు కొనుగోలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మరణించిన కనకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ఎలాంటి కోతలు లేకుండా రైతుల వడ్లను యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అలాగే రైతుబంధు, రైతుబీమా వంటి పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

# 35 ఏళ్ల సుదీర్ఘ సేవలు అమోఘం

### హోంగార్డు నాగిని రాజేందర్‌కు సీపీ గౌస్ ఆలం ఘన వీడ్కోలు

**కరీంనగర్ అక్షిత న్యూస్:** పోలీసు శాఖలో హోంగార్డుగా చేరి, 35 సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలందించిన నాగిని రాజేందర్ పదవీ విరమణ సందర్భంగా శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, రాజేందర్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, కమిషనరేట్ కేంద్రంలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించిన నాగిని రాజేందర్, తన 35 ఏళ్ల సర్వీసులో ఎంతో అంకితభావంతో, నిబద్ధతతో



పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన రాజేందర్ శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో నాగిని రాజేందర్ కు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. తన సర్వీసు కాలంలో తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉంటూ, విధుల్లో క్రమశిక్షణ పాటించిన ఆయనను పలువురు అధికారులు అభినందించారు.

ఈ వీడ్కోలు కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్స్) శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి మరియు కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికారులు, హోంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**వెంకటాపూర్ మండలంలో ప్రత్యేక ప్రజా దర్బార్**

**భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

**మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలు**



**ములుగు, అక్షిత న్యూస్:** పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూర్గుపేట, లక్ష్మీపురం, చక్రవర్తిపల్లి, అడవి రంగాపూర్, మల్లయ్యపల్లి గ్రామాల ప్రజల నుంచి మంత్రి సీతక్క, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి దరఖాస్తులు, వినతిపత్రాలను స్వీకరించారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు: మంత్రి సీతక్క**

మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, భూ సమస్యల పరిష్కారం, మహిళల ఆర్థిక సాధికారత లక్ష్యంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, సామాజిక భద్రతా పెన్షన్లు, రేషన్ కార్డులు, విద్యుత్, తాగునీరు, ఉపాధి హామీ, అంగన్‌వాడీ సేవలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నామని తెలిపారు.

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం**

భూ భారతి కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. రామచంద్రాపురం ప్రాంతంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు 10 వేల ఎకరాల భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియ పూర్తయిందని, అర్హులైన రైతులకు త్వరలోనే పట్టాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. తిమ్మాపురం, పట్వారీపల్లె ప్రాంతాల్లోని భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. భూ వివాదాల పరిష్కారంతో రైతులకు శాశ్వత భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

**మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం**

మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆదాయ వనరులు పెంపొందించే కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి మండల సమాఖ్యకు బస్సులను



అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ స్థాయిలో మహిళల సంక్షేమానికి వినియోగించుకోవచ్చని తెలిపారు. మహిళలే గ్రామాభివృద్ధికి ప్రధాన శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు.

**గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు: ఐటిడిఏ పీవో**

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో మండల స్థాయిలో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఈ కార్యక్రమాలు వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఐటిడిఏ ఆధ్వర్యంలో పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్యూటీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, స్టిచింగ్ అండ్ ఎంబ్రాయిడరీ వంటి కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని, ఏటూరునాగారం, జాకారం, వరంగల్‌లోని యూత్ ట్రైనింగ్ సెంటర్లలో తరగతులు కొనసాగుతున్నాయని వివరించారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంతో పాటు శిక్షణ అనంతరం పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలతో అనుసంధానం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. గిరిజన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ., సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మండల తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్, ఐ,ఆర్ సర్వేను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లాలో జరుగుతున్న ఎస్ , ఐ,ఆర్ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పరిశీలించారు.

సర్వే నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటికి చేరుకొని అర్హుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే



పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు.

సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

ఈ ఎస్ ఐ ఆర్ పరిశీలనలో జెడ్పిసిఈఓ రామ్ రెడ్డి, దుగ్గొండి ఎమ్మార్వో సమ్మక్క , బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## దారారం గ్రామపంచాయతీలో గ్రామ సభ

**గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించండి**

**గ్రామ సర్పంచు లావుడియా శ్రీనివాసులు**



**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా శనివారం లింగాల మండల పరిధిలోని దారారం గ్రామంలో  గ్రామ సర్పంచి లావుడియా శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సర్పంచి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభకు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.99 ప్రణాళికలో భాగంగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి రివ్యూ చేపట్టారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పంచాయతీ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా మాట్లాడుతూ వర్షాకాలం లో వేడి చేసిన నీటిని తాగాలని. ప్రతిరోజు వాడే నీటి సంపులో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని. ఇంటి పరిసరాలలో మురుగు నీళ్ళు నిల్వ ఉండకుండా చూసుకోవాలని . తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయాలని గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని . నాకు తెలుసు పేరు చేసి వేయాలని. ఏఈఓ శ్రీనిధి మాట్లాడుతూ యూరియా బుక్ కావాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని మొబైల్ అప్డేషన్ చేసుకోవాలని దీనివల్ల రైతులకు ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు జమ కావడం జరుగుతుంది అని అన్నారు.  ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి శ్రీనివాసులు ఉపసర్పంచ్ పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. విద్యుత్ ఏఈ అప్పలనాయుడు. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు.. ఏపీవో ఇమామ్ అలీ. పంచాయతీ కార్యదర్శి మత్రు నాయక్ . ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. వెలుగు సిసి చందు.. అంగన్వాడి టీచర్లు, సుజాత తిరుపతమ్మ. . జిపిఓ ఆంజనేయులు.  ఆశా కార్యకర్త గ్రామ వార్డు సభ్యులు ప్రజలు  పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

**పులిగిల్ల రెడ్డి సంఘం డిమాండ్**




**వలిగొండ/ అక్షిత న్యూస్:** పేద రెడ్డి సామాజిక వర్గాల సంక్షేమం కోసం " రెడ్డి కార్పొరేషన్" ను ఏర్పాటు చేయాలని పులిగిల్ల రెడ్డి సంఘం అధ్యక్షులు పైళ్ళ మల్లారెడ్డి కార్యదర్శి వాకిటి వెంకట్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డిలలో కూడా నిరుపేద రెడ్డి కుటుంబాలు ఉన్నాయని వారికోసం ప్రత్యేక నిధులు కేటాయించి కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఈ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినప్పటికీ, ఇంకా అధికారికంగా పాలకవర్గాన్ని నియమించి నిధులు కేటాయించాల్సి ఉంది.కార్పొరేషన్ ఏర్పాటులో భాగంగా పేదలకు ఆర్థిక సాయం రెడ్డి సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్య, ఉపాధి, మరియు వ్యాపారాల కోసం ప్రత్యేక రుణాలు, ఆర్థిక సాయం అందించడం దీని ముఖ్య ఉద్దేశమని,కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు దానికి వార్షిక బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి, కొలను రాంరెడ్డి, నక్కల మల్లారెడ్డి, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, బొబ్బల కృష్ణారెడ్డి, కొమ్మిడి వెంకట్ రెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి,  కొమ్మిడి సత్తిరెడ్డి, వరకంతం పుల్లారెడ్డి లో పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# జూన్ 9న కాళేశ్వరంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభ




**అక్షిత బ్యూరో జయశంకర్ భూపాలపల్లి:** జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ నెల 9న (మంగళవారం) కాళేశ్వరంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు.

మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ మహాసభకు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులు వేణుమాధవ్, కంకనాల సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, పెన్షన్, బీమా సదుపాయాలతో పాటు డిజిటల్ మీడియా సవాళ్లపై విస్తృతంగా చర్చించి కీలక తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుల ఐక్యతను చాటే ఈ మహాసభకు జిల్లాలోని పాత్రికేయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# సంగారెడ్డిలో టిఆర్ఎస్ రాకతో గులాబీ నేతల్లో గుబులు

### సంగారెడ్డిలో టిఆర్ఎస్‌కు నూతన ఉత్తేజం

### టిఆర్ఎస్ వైపు బిఆర్ఎస్ నేతల చూపు

### బిఆర్ఎస్ కంచుకోటను చీల్చాలని టిఆర్ఎస్ వ్యూహం

### జెండా పండుగను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ నాయకుల పిలుపు



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్లు బిఆర్ఎస్ రాష్ట్రంలో అధికారం కోల్పోయి కాంగ్రెస్ పాలనలో బిఆర్ఎస్ పార్టీ పట్టు కోల్పోకుండా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇప్పుడు కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను ముమ్మరంగా ప్రజలలోకి తీసుక వెళ్లాలని, జిల్లాలలో కార్యక్రమాలు విస్తరించడంతో జిల్లా ప్రజలలో అయోమయం, బిఆర్ఎస్ నాయకుల్లో గందరగోళం చోటుచేసుకున్నాయి. దీనికి తోడు సంగారెడ్డి జిల్లాలో ఆదివారం తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించబోయే జెండా పండుగ కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన సందర్భంగా జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీనేతల్లో ఉత్కంఠ రేపుతోంది.

**ఉదయం 11 గంటలకు భారీ ర్యాలీ**

ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను జెండా పండుగ ఇంచార్జ్ కులాబ్ గుర్ దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఏడవ తేదీ రోజు ఉదయం 11:00 గంటలకు స్థానిక పిఎస్ఆర్ గార్డెన్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమవుతుంది. ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగుతూ తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకుంటుంది. ఈ జెండా పండుగ ఉత్సవాల నిర్వహణకు గానూ జిల్లా ఇంచార్జులుగా ఎం. బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈ సన్నాహక సమావేశంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్, పార్టీ ప్రముఖులు కృష్ణమోహన్, నవీన్, కృష్ణ రెడ్డి, సుధాకర్, నితిన్ కుమార్, సాయికాంత్ లతో పాటు కేడీఆర్ యువసేన అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొని, కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# మర్పల్లి ఘటనలో గాయపడిన బాధితులను పరామర్శించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో హోటల్ భవనం పైకప్పు కూలిన ఘటనలో గాయపడి సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం పరామర్శించారు. ఈ ప్రమాదంలో గాయపడిన నలుగురు బాధితులను చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, గోకుల్ ప్రైవేటు ఆసుపత్రి, బాలాజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చందన (12), తండ్రి చాద్రు, రమేష్ (25), తండ్రి నరసింహులు ఆరోగ్య పరిస్థితిని స్పీకర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లలితా దేవికి బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం గోకుల్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎం.డి. నజీర్ (17), బాలాజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎం. శివకుమార్ (25)లను స్పీకర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యాలతో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి సూచించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, వారికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా వ్యక్తం చేశారు.

# 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో రెండో రోజు ప్రత్యేక వార్డుల సభ

### ముఖ్య అతిథులుగా హాజరైన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ప్రజల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "ను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. 99 రోజుల కార్యచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో శనివారం రెండో రోజు బొమ్మకల్, హౌజింగ్ బోర్డు, కాపు వాడు, శాషాబ్ కాలనీ, లక్ష్మీ నగర్, కోతి రాంపూర్, అలుగునూర్, సదాశివ్ పల్లి, కట్ట రాంపూర్, టవర్ సర్కిల్, తిరుమల నగర్, హనుమాన్ నగర్, సిక్ వాడి, అల్కపురి తదితర ప్రాంతాల పరిదిలో గల 5 నుండి 11 డివిజన్లు, 34 నుండి 41 డివిజన్లతో పాటు 56,57,58 డివిజన్లకు సంబంధించి కమాన్ ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్ లో " ప్రత్యేక వార్డుల సభ" జరిగింది. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంబంధిత డివిజన్ల కార్పోరేటర్ల సమక్షంలో వార్డుల వారిగా ప్రజల సమస్యలు వాటి పరిష్కారం, పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై సభలో చర్చించారు. ప్రజా పాలన 99 రోజుల కార్యచరణలో నగరపాలక సంస్థ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులు, డివిజన్లలో ప్రజల ఎదుర్కుంటున్న సమస్యలు వాటి పరిష్కారం, చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నగరపాలక సంస్థ లో ప్రధాన విభాగాలైన ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ విభాగాల వారిగా చేపడుతున్న పరిపాలన కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెంధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ప్రజల సమస్యలు పరిష్కరించి సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీస్కెల్లాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డివిజన్ల కార్పోరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్ ప్రారంభం

### ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్ పంపిణీ చేసిన సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల రక్షణే ధ్యేయంగా కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద శనివారం నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అత్యంత రద్దీగా ఉండే బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అదుపు చేయడానికి, నిరంతరం పర్యవేక్షించడానికి ఈ నూతన ఔట్ పోస్ట్ బూత్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాలని సూచించారు.

"సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ -- కూలింగ్ గ్లాసెస్ పంపిణీ"

కార్యక్రమంలో భాగంగా, భానుడి భగభగలకు సైతం వెరవకుండా రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేక కూలింగ్ గ్లాసెస్ కళ్ళద్దాలను" సీపీ అందజేశారు. తీవ్రమైన ఎండల నుండి సిబ్బంది తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. విధి నిర్వహణతో పాటు సిబ్బంది ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి తో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య, సబ్-ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు

**ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షించాలి**

**కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉండాలి**

**రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంది**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్నిక్షేత్రస్థాయిలో పర్యటించి, పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. రైతులు తమ పంటను సులభంగా విక్రయించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వరి తూకం, నాణ్యత పరీక్షలు, రికార్డుల నిర్వహణ, చెల్లింపుల ప్రక్రియను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా రైతుల వద్ద నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ధాన్యం తడిచిందా? ఇంకా ఎంత ధాన్యం కాంటా వేయాలి? కల్లాల్లో ఇంకా ఎంత ధాన్యం ఉంది? అని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,...... రాష్ట్ర ప్రభుత్వం రైతులు, పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, సత్వరంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలని, కేంద్ర నిర్వాహకులు, అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని స్పష్టం చేశారు.

అదేవిధంగా అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియాన్ని కలెక్టర్ పరిశీలించి, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్టేడియం వినియోగం, నిర్వహణ, అభివృద్ధి అవకాశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు క్రీడా సదుపాయాలు మరింత మెరుగ్గా అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ మురళి, అచ్చంపేట తాహసిల్దార్ సైదులు

సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం ఉదయం అచ్చంపేట పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని శానిటేషన్ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

మొదటగా పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. రహదారుల పరిశుభ్రత, చెత్త సేకరణ, డ్రైనేజీల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరును పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. పట్టణం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పారిశుధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజ్ పనులను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు.

అనంతరం అచ్చంపేట పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులు త్వరగా ఇళ్లలోకి వెళ్లేలా పనులను వేగవంతంగా పనులను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అన్నారు.

తదనంతరం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో నిల్వ ఉన్న మందుల





లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ఆసుపత్రి పరిశు భ్రత, మందుల వ్యాలిడిటీ తదితర అంశాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, పాముకాటు, కుక్కకాటుల మందులతో పాటు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. రోగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వైద్యులు తప్పనిసరిగా ఆసుపత్రులకు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

## ధర్మోరా నూతన పంచాయతీ కార్యదర్శి ప్రియాంకకు ఘన సన్మానం...

**సర్పంచ్ మామిడి సంజీవ్ రెడ్డి**



**లోకేశ్వరం,జూన్ 6 అక్షిత న్యూస్:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామపంచాయతీకి నూతనంగా బదిలీపై వచ్చిన గ్రామ కార్యదర్శి ప్రియాంకను గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మామిడి సంజీవ్ రెడ్డి, మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని నూతన కార్యదర్శిని కోరారు. అనంతరం ప్రియాంక,కు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి,మాజీ సర్పంచ్ మంద భాస్కర్, ఉపసర్పంచ్ మంద గణేష్, పెద్దకాపు భూమేష్,వార్డు సభ్యుడు మోహన్,ముజ్జు అలీ ఖాన్,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం

**పచ్చదనం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** పచ్చదనం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు, నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు , వసతులను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నిబంధనల మేరకు చెత్త నిర్వహణ చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్, బడిబాట గురించి వివరించారు. .హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు.ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు జాబితా, మ్యాపింగ్ ప్రక్రియ గురించి వివరించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**లోకేశ్వరం, జూన్ 6 అక్షిత న్యూస్:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని ధర్మోర గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉపసర్పంచ్ మంద గణేష్, తాతయ్య కుటుంబాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబ పెద్దను కోల్పోయిన దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.అంతేకాకుండా,ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి దుఃఖంలో తాను భాగస్వామినని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడికే సాయన్న,గ్రామ సర్పంచ్ మామిడి సంజీవ్ రెడ్డి,మాజీ సర్పంచ్ మంద భాస్కర్,స్థానికులు పాల్గొన్నారు...

## రుతుపవనాల రాక నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు





**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి వరి కొనుగోలు ప్రక్రియ, ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులు, గోదాములకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఖాళీ అయ్యాయని, మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

### పారిశుద్ధ్య వాహనాలకు అప్పగించాలి
### ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి
### జల వనరులు సంరక్షించాలి
### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్





**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లిలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు

ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని, పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలోని ప్రగతి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, షి టీమ్, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బుట్టలు పంపిణీ చేయాలని, బట్ట సంచులు ఇవ్వాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి.. స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, జగ్గులు ఇవ్వాలని ప్రతి వేడుకలకు ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెల్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు.

ఎల్ నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జల వనరులు సంరక్షించాలని, ఇంకుడు గుంతలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, చెరువులు, గ్రామంలోని ఇంకుడు గుంతలు, పామ్ పాండ్ లు సిద్ధంగా ఉంచాలని పిలుపు నిచ్చారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ నెల 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా 2720 ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.

కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచ్ జ్యోతి, మిషన్ భగీరథ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు రాయవరం గ్రామపంచాయతీలో గ్రామ సభ

### 99 రోజుల ప్రగతి ప్రణాళిక విజయవంతం చేద్దాం
### గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించండి
### గ్రామ సర్పంచు బొల్లు నరేష్



**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా శనివారం లింగాల మండల పరిధిలోని క్యాంపు రాయవరం గ్రామంలో గ్రామ సర్పంచి బొల్లు నరేష్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సర్పంచి బొల్లు నరేష్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభకు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.99 ప్రణాళికలో భాగంగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి రివ్యూ చేపట్టారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పంచాయతీ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా మాట్లాడుతూ వర్షాకాలం లో వేడి చేసిన నీటిని తాగాలని. ప్రతిరోజు వాడే నీటి సంపులో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని. ఇంటి పరిసరాలలో మురుగు నీళ్ళు నిల్వ ఉండకుండా చూసుకోవాలని . తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేయాలని గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని . నాకు తెలుసు పేరు చేసి వేయాలని. ఏఈఓ శ్రీనిధి మాట్లాడుతూ యూరియా బుక్ కావాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని మొబైల్ అప్డేషన్ చేసుకోవాలని దీనివల్ల రైతులకు ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు జమ కావడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బొల్లు నరేష్. ఉప సర్పంచ్ సూర యాదయ్య.,పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. విద్యుత్ ఏఈ అప్పలనాయుడు. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు.. ఏపీవో ఇమామ్ అలీ. పంచాయతీ కార్యదర్శి మత్రు నాయక్ . ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. వెలుగు సిసి చందు.. అంగన్వాడి టీచర్లు, జయమ్మ. . జిపిఓ ఆంజనేయులు. ఆశా కార్యకర్త గ్రామ వార్డు సభ్యులు ప్రజలు యాదయ్య ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి సమస్యల పరిష్కారానికి

# గ్రామసభలే వేదిక

### లాభదాయక పంటల సాగుతో పాటు నీటి వినియోగాన్ని తగ్గించాలి

### జినుకుంట గ్రామసభలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రణాళిక, అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలక వేదికలుగా నిలుస్తాయని ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని బల్మూరు మండలం జినుకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ పుష్పలత అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై గ్రామసభలో సమీక్షా నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....., గ్రామసభల ద్వారా ప్రజలు తమ అవసరాలు, సమస్యలు, అభివృద్ధి సూచనలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల చురుకైన భాగస్వామ్యం అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామస్థాయిలో రూపొందించే ప్రణాళికలు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని పేర్కొన్న కలెక్టర్, రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న లాభదాయక పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో వరి పంట సాగు ఎక్కువగా జరుగుతుందని, ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేలా జిల్లా లో ఇతర ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవచ్చని తెలిపారు. పంటల ఎంపికలో మార్కెట్ అవకాశాలు, సాగు వ్యయం, నీటి లభ్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన జొన్న, రాగి, చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్లు, ఇతర లాభదాయక పంటలను ఈ సంవత్సరం నుండి మొదలుపెట్టాలని కలెక్టర్ రైతులను కోరారు.

నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగు పద్ధతులను రైతులు విస్తృతంగా అవలంబించాలని సూచించారు. భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవడంతో పాటు వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు ఇచ్చే పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం



చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్య, వైద్యం, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

ముఖ్యంగా ఈ నెల లో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగనున్న సర్ ా×= ద్వారా నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన అర్హులైన ఏ ఒక్క ఓటు తొలగిపోకుండా, అనరుహులైన ఓట్లు ఏ ఒక్కటి ఓటర్ జాబితాలో ఉండకుండా గ్రామస్తులు చూసుకోవాలని సర్ కార్యక్రమం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

నీటి వినియోగం, వర్షపు నీటిని భూగర్భ జలాలు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞను గ్రామసభలు కలెక్టర్ గ్రామస్తులు చేశారు. అనంతరం గ్రామసభలో పాల్గొన్న ప్రజల నుంచి పలు వినతులు స్వీకరించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు సమస్యల పరిష్కారంపై తగిన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రాధాన్యత ఆధారంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీరాములు, డిప్యూటీ సర్పంచ్ పార్వతమ్మ, ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో జె.రాఘవులు, ఎంఈఓ గజేంద్ర శ్రీనివాస్, ఎంపీఓ నర్సిరెడ్డి, సిడిపిఓ దమయంతి, పంచాయతీ సెక్రెటరీ నిరంజన్, గ్రామ పాలన అధికారి విజయ్,శివరామకృష్ణ గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ జిల్లా నుండి 55 మంది ఎంపిక

### జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న




**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** నిర్మల్ జిల్లా నుండి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు 55 మంది విద్యార్థులు ఎంపికైనట్లు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. జిల్లాలో అత్యధికంగా మస్కాపూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నుండి 26 మంది ఎంపిక కాగా పొనకల్, బీరవెల్లి, మామడ, నర్సాపూర్ జీ పాఠశాలల నుండి ముగ్గురు చొప్పున, రాజుర, మంజులాపూర్ గర్ల్స్ హై స్కూల్ సోమ్వారిపేట్, లక్ష్మణ్ చందా పాఠశాల నుండి ఇద్దరు చొప్పున, మున్యాల, పెంబి, కడెం, లింగాపూర్, జాఫ్రాపూర్, కొరటికల్ ,కుబీర్, ఎడ్బిడ్, మోడల్ స్కూల్ కుంటాల ఏ ఒకరు చొప్పున ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ విద్యార్థులు గత విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ ఈ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఈ ఎంపికైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు స్కాలర్షిప్ లభిస్తుందని చెప్పారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ ఖమ్మం ఆర్టీసీ డిఎంకు ఎస్ డబ్ల్యూఎఫ్ మెమోరాండం

### పలు సమస్యలను డిఎంతో చర్చించిన యూనియన్ నేతలు

### సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించిన డీఎం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం డిపోలో కండక్టర్ సర్వీసులుగా ఉన్న డీలక్స్ బస్సులను వన్ మ్యాన్ సర్వీసులుగా మార్చిన వాటిని కండక్టర్ సర్వీస్ గా నడపాలని డ్రైవర్ల డ్యూటీ చార్ట్ కౌన్సిలింగ్ తక్షణమే నిర్వహించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ డిపో మేనేజర్ ని కలసి మెమోరాండం అందజేయడం జరిగింది.సూర్యాపేట సర్వీసుల ఓవర్ టైమ్ సూర్యాపేట డిపోలో ఇచ్చినట్లుగా 03 గంటల 30 నిమిషాలుగా ఉండాలని స్పేర్ లో ఉన్నవారికి డ్యూటీ బుకింగ్ లో డ్యూటీ కేటాయించిన తర్వాతే డీడీలు నింపాలని పలు స్థానిక సమస్యలపై మాట్లాడగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు.డ్రైవర్ల డ్యూటీ చార్టు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని డీలక్స్ బస్సులతో డ్యూటీలు కోల్పోయిన వారికి బుకింగ్ లో ప్రాధాన్యత కల్పిస్తామని ఉద్యోగులు కూడా సంస్థ ఆదాయం పెంచడానికి కృషి చేయాలని ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో ఏ విధమైన సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తేవాలని డిఎం సూచించారు. సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చిన డిపో మేనేజర్ కు యూనియన్ నేతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు ప్రచార కార్యదర్శి తోకల బాబు ఖమ్మం డిపో అధ్యక్ష కార్యదర్శులు గడ్డ వెంకటయ్య గుగ్గిళ్ల రోశయ్య సహాయ కార్యదర్శి గుర్రం రామారావు ఉపాధ్యక్షులు మద్దెల బాబు సభ్యులు కృష్ణార్జున రావు ఏఎస్ రావు పాల్గొన్నారు.

### విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం' లక్ష్యంగా

# మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంటోనీ రెడ్డి

**మానకొండూర్ అక్షిత న్యూస్:** విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం' లక్ష్యం గా మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన కొనసాగిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంటోనీ రెడ్డి అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బీజేపీ శ్రేణులు చేపట్టాల్సిన ప్రత్యేక సేవా, ప్రజాహిత కార్యక్రమాల కోసం శనివారం తిమ్మాపూర్ బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా నగర్ లోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణమండపంలో మండల బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ విజయాలు , 12 ఏళ్ల ప్రగతినీ వివరించారు , పార్టీ నిర్ణయించిన ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు.

గడిచిన 12 ఏళ్లలో అవినీతి రహిత పాలన, ఆర్థిక వ్యవస్థ బలోపేతం, ఆయుష్మాన్ భారత్, ఉచిత బియ్యం పంపిణీ తో పాటు అనేక సంక్షేమ పథకాలు, చారిత్రక , సాహసోపేత బిల్లులు , అన్ని రంగాలలో దేశం సాధించిన ప్రగతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడానికి ప్రయత్నం చేయాలన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి చింతం శ్రీనివాస్ పర్యావరణ పరిరక్షణతోనే మానవాళికి భవిష్యత్తు ఉంటుందని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిమ్మాపూర్ బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని అమ్మ పేరుతో ఓ మొక్కను నాటే కార్యక్రమం తిమ్మాపూర్ మండలంలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల్లో చేపట్టారు. మహాత్మా నగర్ గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక బిజెపి శ్రేణులు చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో చింతం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుందన్నారు.



గడిచిన 12 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం కేవలం ఆర్థిక, సాంకేతిక రంగాలకే కాకుండా పర్యావరణ రక్షణకు కూడా సమాన ప్రాధాన్యతనిచ్చిందన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలకు బిజెపి శ్రీకారం చుట్టిందని, ఆ దిశలోనే'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడడానికి చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తమ తల్లి జ్ఞాపకార్థం , గౌరవార్థం ఒక మొక్కను నాటాలని ఆయన కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మండలాధ్యక్షుడు చింతం శ్రీనివాస్,, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, బిఎల్ఎ2 ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి గ్రామ సభలు కీలకం

### ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఎంపీడీవో కూచన ప్రకాశ్**



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** మండలంలోని కాట్రపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ రాపాక పద్మ అధ్యక్షతన శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి రాయపర్తి మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కూచన ప్రకాశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో గ్రామ సభలు కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజలు చురుకుగా పాల్గొని నిర్మాణాత్మక చర్చలు జరపాలని సూచించారు. ఎంపీడీవో కూచన ప్రకాశ్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ గ్రామ పంచాయతీ ప్రధాన బాధ్యతలని పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సర్పంచ్ రాపాక పద్మ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అధికారుల సహకారం అభినందనీయమని, వార్డు సభ్యులు, ప్రజల సహకారంతో కాట్రపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండ్లపల్లి మధు, వార్డు సభ్యులు చిట్యాల వెంకన్న, కోలుకొండ ప్రశాంత్, ముప్పిడి మమత, కందుకూరి నరేందర్, మహ్మద్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, అధికారులు, గ్రామస్తులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మీయుల సమక్షంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి వివాహ వార్షికోత్సవ వేడుకలను ఆత్మీయుల సమక్షంలో ఆనందకరంగా ఆహ్లాద వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో బాగస్వాములై ప్రేమాభిమానాలు, ఆప్యాయతలతో కేక్ కట్ చేయించిన ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు లీలా ప్రసాద్, హనుమయ్య చౌదరి, నాయుడు, వెంకటరావు, చక్రపాణి,కొమ్మినేని రాంబాబు, రవి, రాజేంద్ర ప్రసాద్, బాషా, వినోద్ చౌదరి, ఎం.ఆర్.కె. చౌదరి, ప్రసాద్, వెంకటరావు, పెద్దబాబు, సింహాచలం, వి.వి.కె. వరుణ్, సత్యనారాయణ, చిన్నా, నాని (నరేష్), వీరేంద్ర, సాత్విక్, సాయి, రవి, గోపీ, రామకృష్ణ, యశ్వంత్, శ్రీధర్, తులసి, చరణ్, రాము, పవన్ రెడ్డి, బాలు, శేఖర్ నాయుడు లకు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరి ప్రేమాభిమానాలు , ఆశీస్సులు మాకు ఎంతో విలువైనవి మా జీవితంలోని ఈ ప్రత్యేక రోజును మరింత ఆనందమయంగా, చిరస్మరణీయంగా మార్చిన మీ అందరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు.

## ములుగును ఆదర్శ పట్టణంగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం



**ములుగులో రూ.18.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన**

**ఆదర్శ మున్సిపాలిటీగా ములుగు అభివృద్ధికి చర్యలు**

**ములుగు, అక్షిత న్యూస్:** ములుగును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం ములుగు పట్టణంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీఆర్ఆర్ 2025-26 నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.

ములుగు పట్టణ పరిధిలో జాతీయ రహదారి-163 నుంచి ఎరుకలవాడ వరకు రూ.6.50 కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు, జాతీయ రహదారి-163 నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.5.75 కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు, అలాగే ములుగు పట్టణ తూర్పు ప్రాంతంలో రూ.5.95 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ములుగు మున్సిపాలిటీ పరిధిలో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కల్వర్టుల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

**ఆదర్శ పట్టణంగా ములుగు అభివృద్ధి: మంత్రి సీతక్క**

మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ములుగు మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి పట్టణాన్ని మరింత సుందరంగా, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

మున్సిపల్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించిన ఆమె, రామప్ప, జంగాలపల్లి, మేడారం ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన జంక్షన్ల తరహాలో గట్టమ్మ జంక్షన్‌తో పాటు ములుగు బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు, ఎంఆర్ఓ కార్యాలయం, కలెక్టరేట్ ఎదురుభాగం వంటి కీలక ప్రాంతాల్లో జంక్షన్ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

**రింగ్ రోడ్ ప్రతిపాదనపై పరిశీలన**

పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రింగ్ రోడ్ నిర్మాణ ప్రతిపాదనపై పరిశీలన జరుగుతోందని మంత్రి తెలిపారు. కలెక్టరేట్, యూనివర్సిటీ, దేవగిరిపట్నం ప్రాంతాలను అనుసంధానించే రింగ్ రోడ్ మార్గాలపై పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అనుకూలమైన మార్గాన్ని ఎంపిక చేయాలని సూచించారు.

**నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**

ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, నాణ్యతతో సకాలంలో పూర్తి అయ్యేలా సహకరించాలని మంత్రి కోరారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ సంపత్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కో-ఆప్షన్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 50 వసంతాలు పూర్తి చేసుకున్న రమేష్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ఒక వ్యాపారం సుదీర్ఘకాలం కొనసాగుతుంది అంటే ఆ వ్యాపార సంస్థ పైన, ఆ వ్యాపార నిర్వాహకుల పైన ప్రజలకు ఉన్న అపారమైన నమ్మకం. మన్నికైనా, నాణ్యత కలిగిన వస్తువుల విక్రయం, మర్యాద, వినియోగదారుల పట్ల వినమ్రత, గౌరవించడం తదితర అంశాలు వ్యాపారం నిరంతరం కొనసాగడానికి దీర్ఘకాలంగా నిలబడి ఉండడానికి కారణమని చెప్పక తప్పదు. రామన్నపేటలో 50 ఏళ్లకు పైగా సాగుతున్న వ్యాపార సంస్థలు ఒకటి రెండు మాత్రమే ఉన్నాయి. అందులో ఒకటి రామన్నపేటలో 50 వసంతాలుగా కొనసాగుతున్న రమేష్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్. 7-6-1976 సంవత్సరంలో మండల కేంద్రంలోని పాత చాపల మార్కెట్ వద్ద స్థాపించారు. నాటినుండి నిరంతరాయంగా కొనసాగుతూ ఈ ప్రాంత ప్రజల మనలను పొందుతుంది. నాణ్యమైన, నాణ్యత కలిగిన మందులను అందించడానికి రాజీపడకుండా ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో ప్రామాణికంగా అర్ధ శతాబ్ద కాలం నుండి కొనసాగుతూనే ఉంది.

**వ్యాపారంతో పాటు సేవలు..**

స్థానిక రమేష్ మెడికల్ హాల్ నిజాయితీగా మెడికల్ షాప్ నడుపుతూ వ్యాపారం చేయడం కాకుండా నిరుపేదలకు సైతం ఓటిసి ప్రొడక్ట్స్ ను అతితక్కువ ధరలకు అందిస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు తోడుపాటున అందిస్తున్నారు. ఈ సందర్భంగా మెడికల్ షాప్ నిర్వాహకులు, ఫార్మసిస్ట్ రాపోలు రమేష్ మాట్లాడుతూ వ్యాపారంగా కాకుండా సేవా కార్యక్రమంగా నిర్వహిస్తున్నామన్నారు. అనేక రక్తదాన శిబిరాలకు, వైద్యశిబిరాల నిర్వహణలో చేయూతనందించడమే గాక ఉద్యమకారుల జనజీవన స్రవంతిలో ఉచిత మందులను సైతం అందించాం. ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ చట్టాలకు అనుగుణంగా వ్యాపార నిర్వహణ చేస్తూ అధికారుల మన్ననలను ఉందేమన్నారు. కరోనా మహమ్మారి విస్తరిస్తున్న సమయంలో కూడా ప్రజలకు సేవలందించిన సందర్భం మరువరానిదన్నారు.

**కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ స్థాపనలో కీలకపాత్ర**

రామన్నపేట మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ స్థాపించడంలో కీలకమైన పాత్ర పోషించడమే కాకుండా సుధీర్ఘకాలం అసోసియేషన్ అధ్యక్షులుగా రాపోలు రమేశ్ కొనసాగుతున్న అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కూడా పనిచేస్తున్నారు. గతంలో ఏఐఓసిడి ద్వారా జరిగిన మందులపై లోకల్ టాక్స్ ఎక్స్ట్రా అన్న నిబంధన వ్యతిరేక ఉద్యమించామని, ఇన్క్లుసీవ్ ఆల్ టాక్సెస్ అని రావాలని, ఆన్లైన్ ద్వారా మందుల సరఫరాను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## భీమ లింగాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

**45 కోట్ల బ్రిడ్జి నిర్మాణంతో అభివృద్ధి**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**వలిగొండ/అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని సంగెం భీమలింగేశ్వరుడుని ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలోని భీమలింగం ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. భీమలింగేశ్వ ర స్వామి దేవాలయం నిర్మాణం కోసం ఇప్పటికే 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, దేవాలయం నిర్మాణం, సమీపంలో బ్రిడ్జి నిర్మాణం 45 కోట్లు ఆ ప్రాంతం అభివృద్ధి చేసుకోవటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు. భీమలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం అధికారులు ప్రణాళికాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మూసి ప్రక్షాళన చేసి , ఆలయ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని, అన్నారు. ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రం గా తీర్చి దిద్దుతామని అంతకు మునుపు స్థానిక నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. భీమలింగం కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టూ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇరిగేషన్, ఆర్డీవో శేఖర్ రెడ్డి ఎమ్మార్వో దశరథ ఆర్ఐ కరుణాకర్ రెడ్డి,ఆర్కిటెక్ట్ మరియు ఇతర సిబ్బంది, మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..